Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 153 | గురువారం 13 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50




# ఢిల్లీ పేలుళ్లు.. ఉగ్రదాడే

- కేంద్ర మంత్రివర్గం ప్రకటన
- దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశం



**న్యూఢిల్లీ-సూర్యవాస్తవం:** దేశ రాజధానిలోని ఎర్రకోట వద్ద సోమవారం జరిగిన కారు బాంబు పేలుడు ఘటన ఉగ్రవాదులు జరిపిన దాడేనని కేంద్ర మంత్రివర్గం బుధవారం ప్రకటించింది. ఈ ఘటనలో జరిగిన ప్రాణనష్టంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో ఆయన అధ్యక్షతన బుధవారం సాయంత్రం కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఢిల్లీ పేలుళ్లకు పాల్పడినవారిని, వారికి సహాయ సహకారాలు అందించినవారిని

- మిగతా 2లో..

# సంక్షేమం.. అభివృద్ధి సుపరిపాలనే లక్ష్యం

- పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తాం
- పేదరికం,కరువు లేని రాష్ట్రంగా మారుస్తాం
- ఆకాశమే హద్దుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం
- దేవగుడిపల్లి-మన ఇల్లు-మన గౌరవం పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- వర్చువల్ విధానంలో మూడు లక్షల గృహప్రవేశాల కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 12:** సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తున్నామని, రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపి ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం మండలంలో దేవగుడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన మూడు లక్షల పేదల ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,స్పెషల్ సెక్రటరీ హౌసింగ్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ నిశాంత్

- మిగతా 2లో..



# డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు చర్యలు

## హోంమంత్రి అనిత

**అనకాపల్లి, సూర్యవాస్తవం:** రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు, మాదక ద్రవ్యాలను, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు యువత, ప్రజలకు అవగాహన కల్పిస్తూ బుధవారం పాయకరావుపేటలో అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యాన అభ్యుదయం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పోలీసు ఉన్నతాధికారులతో కలిసి అనిత ప్రారంభించారు. పాయకరావుపేట నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకూ సుమారు నెల రోజుల పాటు ఈ ర్యాలీ కొనసాగుతుందని హోం మంత్రి తెలిపారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని కోరారు. గంజాయి రవాణా, సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే 112, 1972 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉంటామంటూ సమాజం నుంచి మాదక ద్రవ్యాలను పారదోలుతామంటూ స్థానిక యువతతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక

- మిగతా 2లో..



# 'వక్ఫ్'కు రక్షణ కల్పిస్తాం

- మైనార్టీ బాలికలకు 3 రెసిడెన్షియల్ స్కూల్స్
- సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, సూర్యవాస్తవం:** వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించినా, రాష్ట్రంలో మాత్రం వక్ఫ్ బోర్డులో మైనార్టీలనే నియమిస్తామన్నారు. 4,700 ఆస్తులకు, సర్వే పూర్తి చేసి రక్షణ కల్పిస్తామని, వాటి వివరాలను డిజిటలైజ్ చేస్తామని తెలిపారు. భారతరత్న మౌలనా అబుల్ కలాం జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్, ఇతర మైనార్టీ నాయకులు తొలుత మౌలానా అబుల్ కలాం

- మిగతా 2లో..



# గడువులోపు జెజెఎం పనులు పూర్తి

## ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



**అమరావతి, సూర్యవాస్తవం:** జల్ జీవన్ మిషన్ (జెజెఎం) పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో ఈ అంశంపై సమీక్షను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెజెఎం పనులను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ల నేతృత్వంలో పనిచేసే ఈ బృందంలో పిఆర్, ఆర్అండ్‌బి, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు ఉండాలన్నారు. జెజెఎం పరిధిలో 5 జిల్లాల్లో ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో మెగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంతో ఈ బృహత్తర పథకాన్ని ప్రారంభించామన్నారు. పశ్చిమ గోదావరి, చిత్తూరు జిల్లాల్లో ఈ పథకంలో భాగంగా రోడ్ల వెంట పైపులైన్ ఏర్పాటు చేసేందుకు రోడ్లు, భవనాలశాఖ, పంచాయతీరాజ్ శాఖల నుంచి అనుమతి పొందాల్సి ఉందని, కొన్ని ప్రైవేటు భూములను సేకరించాల్సి ఉందని, ప్రకాశం జిల్లాలో అటవీ శాఖ అనుమతులు పొందాలని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులు 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు.

# 'వక్ఫ్'కు రక్షణ కల్పిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రూ.200 కోట్లతో మైనార్టీల ప్రార్థనా మందిరాలు, షాదీఖానాలను పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. అబుల్ కలాం దేశభక్తుడిగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా తొలి ఐఐటిని స్థాపించి సాంకేతిక విద్యకు బీజం వేశారన్నారు. ఈ సందర్భంగా అబుల్ కలాం సేవలను కొనియాడారు. మరోవైపు అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా నియమించేందుకు అప్పటి ప్రధాని వాజ్‌పేయికి తానే సిఫార్సు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రాలో 13 జిల్లాల్లో ఉర్దూను ద్వితీయ భాషగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీలు ఏర్పాటు చేశానని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. 15 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించామని, త్వరలోనే వీటిని పూర్తి చేస్తామన్నారు. మైనార్టీ బాలికల కోసం ప్రత్యేకంగా 3 రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. 10 నెలలుగా మౌజాం, ఇమామ్‌లకు గౌరవ వేతనం బకాయిలు ఉన్నాయని, ఈ నెల 12వ తేదీన ఈ మొత్తం విడుదల చేయనున్నట్లు తెలిపారు. హజ్ హౌస్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు. నూర్ బాషాల కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించనున్నట్లు చెప్పారు. మైనార్టీ పిల్లలందరినీ చదివించి గ్లోబల్ లీడర్లుగా తయారు చేస్తానన్నారు. ఉర్దూ భాష నేర్చుకునేవారి కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పారు. నోటిఫైడ్ వక్ఫ్ ఆస్తులను, వక్ఫ్ బోర్డు ఆస్తులుగా గుర్తిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేసి అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రతి మసీదుకు రూ.5 వేలు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ ఆధ్వర్యాన ఉర్దూ భాషాభివృద్ధికి, ఇతర రంగాల్లో కృషి చేసిన మైనార్టీలకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్, మైనార్టీ సంక్షేమశాఖ సలహాదారు ఎంఎ షరీఫ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాయకరావుపేట సిఐ జి అప్పన్న ఆధ్వర్యాన జరిగిన ఈ ర్యాలీలో విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి, అనకాపల్లి జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా, జిల్లా అడిషనల్ ఎస్‌పి (క్రైమ్) ఎల్.మోహనరావు, అనకాపల్లి డిఎస్‌పి శ్రావణి, నర్సీపట్నం డిఎస్‌పి శ్రీనివాసరావు, పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ జి.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. పాయకరావుపేటలో ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రానికి అడ్డరోడ్డు జంక్షన్‌కు చేరుకుంది. నర్సీపట్నం డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, స్థానిక సిఐ లడ్డు రామకృష్ణ నేతృత్వంలో పోలీసులు ర్యాలీకి స్వాగతం పలికారు.

# ఢిల్లీ పేలుళ్లు.. ఉగ్రదాడే

(మొదటిపేజీ తరువాయి)

చట్టం ముందు నిలబెట్టాలని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**క్షతగాత్రులకు ప్రధాని మోడీ పరామర్శ**

కాగా పేలుళ్ల ఘటనలో గాయపడినవారిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరామర్శించారు. భూటాన్ పర్యటన ముగించుకొని స్వదేశానికి చేరుకున్న వెంటనే మోడీ నేరుగా ఎల్‌ఎన్‌జెపి ఆసుపత్రికి వెళ్లారు. క్షతగాత్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ మేరకు ప్రధాని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. 'ఎల్‌ఎన్‌జెపి ఆసుపత్రికి వెళ్లి ఢిల్లీ పేలుళ్లలో గాయపడినవారిని పరామర్శించాను. త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. దాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం' అని మోడీ పేర్కొన్నారు. అంతకు ముందు ప్రధాని నివాసంలో క్యాబినేట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సిసిఎస్) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతాసలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాల అధికారులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధి.. సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం







(మొదటిపేజీ తరువాయి)

కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్,జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,సబ్ కలెక్టర్ భావన, విప్ శ్రీధర్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరువ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా గృహప్రవేశం చేస్తున్న ప్రతి కుటుంబానికి ఆయన అభినందనలు తెలిపారు. 2029 నాటికి ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామన్నారు.ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్తగా ఎం ఎస్ ఎం ఈ లను అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలను అందిస్తామన్నారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేస్తామన్నారు. డ్వాక్రా సంఘాలు పొదుపు పథకం ద్వారా వేల కోట్లు పొదుపు చేయడం అభినందనీయమన్నారు. గతంలో పేదలకు పక్కా ఇల్లు గృహాలు కట్టించే కార్యక్రమాన్ని స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి ఇల్లు అంటే గౌరవం అని ఒక చిరునామా అని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు అందించే ఆశయంతో ముందుకెళు తున్నామన్నారు. నరేగా పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం 90% సబ్సిడీతో డ్రిప్ మైక్రో ఇరిగేషన్లను అందిస్తోందని వాటిని వినియోగించి కొని రైతులు అభివృద్ధి చెందాలన్నారు. వచ్చిన 16 నెలల్లోనే మూడు లక్షల ఇల్లు పూర్తి చేశామంటే ఈ ప్రభుత్వ నిబద్ధత పట్టుదలే కారణమన్నారు. వచ్చే ఉగాది లోపు వివిధ దశల్లో ఉన్న పేదల ఇల్లును పూర్తి చేస్తామన్నారు. గతంలో పట్టణాలలో నిర్మించిన ఇళ్లను పూర్తిగా అస్తవ్యస్తం చేశారని వాటన్నిటిని గాడిన పెడుతున్నామన్నారు. ఇంకా ఇంటి స్థలం లేని పేదలు ఉంటే వారికి ఈ ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు మంజూరు చేస్తుందని తెలిపారు. గుంతల రోడ్లను డ్రైనేజీలను పూర్తిగా బాగు చేస్తున్నామని తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నామన్నారు. ఇల్లు మంజూరుకు ఎస్సీ బీసీలకు 50వేలు,ఎస్సీలకు 75వేలు ప్రిమిటివ్ గిరిజనులకు ఒక లక్ష అదనంగా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ముస్లింలకు కూడా అదనంగా ఇల్లు నిర్మించుకోవడానికి 50 వేలు అందిస్తామని తెలిపారు. రాబోవు ఉగాదికి మరో ఐదు లక్షల ఇల్లును పూర్తి చేస్తామన్నారు. కుటుంబాలు కలిసి ఉండేలా తల్లిదండ్రులకు పిల్లలకు ఉమ్మడిగా ఇల్లును కేటాయిస్తామన్నారు. అలాగే పేదలకు ఉచిత కరెంటు, బీసీలకు సబ్సిడీ ద్వారా అందజేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చి సోలార్ పవర్ లో సంస్కరణ తీసుకొచ్చామన్నారు. రైతులు నేడు పంటలతో పాటు తమ పొలాల్లో కరెంటును కూడా ఉత్పత్తి చేస్తున్నారన్నారు. వినియోగదారులను ఇప్పుడు సోలార్ పవర్ ఉత్పత్తిదారులుగా మార్చామన్నారు. తెలుగింటి బిడ్డ కష్టాలు చూసి ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. త్వరలో రాయచోటి నియోజకవర్గం లోని 68 గ్రామ పంచాయతీలకు ఆరు మండలాలతో తో పాటు పీలేరు తంబళ్లపల్లె లో ఇంటింటికి కులాయినీరు అందిస్తామన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గార్బేజి నుంచి కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచడంతో భారంగా చూసుకునే వృద్ధులను నేడు ప్రేమతో చూసుకుంటున్నారు అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చామని. త్వరలో జరగనున్న విశాఖ ఇన్వెస్ట్మెంట్ మీట్ లో మరో 10 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తెచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. ఆటో డ్రైవర్లు, ఇమాములు, మౌజాములు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఇక్కడ చదువుకున్న పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు రావాలన్న ఉద్దేశంతో పారిశ్రామిక వాడలుగా గ్రామాలను మండలాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాడైన రోడ్లను 500 కోట్లతో మళ్ళీ రోడ్లు పూడుస్తున్నామన్నారు. వెలుగల్లు ప్రాజెక్టు ద్వారా చెరువులకు నీరు అందిస్తామని తెలిపారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తిచేసి రాయిచోటి నియోజకవర్గం లో భూగర్భ జలాలను



పెంచుతామన్నారు నదుల సంధానం నా జీవిత ఆశయమని శాశ్వత ప్రాతిపదికన త్రాగునీటి సమస్యకు పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఇప్పటికే గోదావరి కృష్ణ నదులను అనుసంధానం చేశానని పెన్నా వంశధారాలను అనుసంధానం చేయాల్సి ఉందని తెలిపారు. రాయలసీమలో భూగర్భ జలాలను మూడు మీటర్లకు పెంచాలన్నారు. టెక్నాలజీని వినియోగించి సుపరిపాలన అందించడంలో భాగంగా 730 సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నామన్నారు. ఐ విఆర్ఎస్ ద్వారా ప్రజాస్పందనను సేకరించి ప్రభుత్వ అధికారులు జవాబు దారితనంతో పనిచేసే విధంగా చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన తుఫాను నేపథ్యంలో ఫ్లడ్ మేనేజ్మెంట్ చేసి తుఫాన్ ను ఎదుర్కొన్నామన్నారు.త్వరలో రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సంజీవిని పథకాన్ని తీసుకొస్తామని అన్నారు. టెక్నాలజీని వినియోగించుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజల ఆరోగ్యాన్ని టెస్ట్ లు చేసి వారి ఆరోగ్య పరిస్థితులు కనుగుణంగా మందులను అందజేస్తామన్నారు. రాయలసీమలను హార్టికల్చర్ హబ్బుగా మార్చి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్ సాకారం చేసే దిశగా కృషి చేస్తామన్నారు

రాష్ట్ర హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ప్రదాతని రాత్రింబగళ్ళు కష్టపడి మన రాష్ట్రాన్ని పట్టలెక్కిస్తున్నారన్నారు.ఇది మాటల ప్రభుత్వం కాదనీ చేతల ప్రభుత్వం అని నిరూపించారన్నారు. కేవలం16 నెలల్లో 3లక్షల పేదల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి వారికి అందించడం జరిగిందన్నారు. త్వరలో మరో 6 లక్షల ఇళ్లు పూర్తి చేయబోతున్నామన్నారు. పేదల ఇల్లు నిర్మించుకోవడానికి ఎస్ సి, బీసీలకు 50 వేలు ఎస్టీ లకు 75 వేలు, గిరిజనులకు లక్ష అదనంగా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ అమల్లో భాగంగా చెప్పిన విధంగా పెన్షన్ 4 వేలకు పెంచామన్నారు తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి పథకాన్ని అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కే చెల్లిందన్నారు.రాష్ట్ర పరిస్థితి బాగోలేకున్నా అన్ని రకాల పథకాలు ఇస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేలు ఇస్తున్నామన్నారు. సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.రాబోవు 5సం కాలంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామని అన్నారు.స్టీల్ ప్లాంట్,గండి కోట లలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాబోవు తరాల భవిష్యత్ ను దృష్టిలో మన ముఖ్యమంత్రి పనిచేస్తున్నారనీ తెలిపారు.

రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా రాష్ట్రంలో 16 నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జల్ జీవన్ పథకంలో భాగంగా రాయచోటి నియోజకవర్గంలో 300 కోట్లతో ఆరు మండలాలకు త్వరలో త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మన ముఖ్యమంత్రి శ్రీనివాసపురం రిజర్వాయర్ వెలిగల్లు ప్రాజెక్టుల అభివృద్ధి పనులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. గతంలో వంద పడకలుగా ఉన్న ఆసుపత్రిని 50 పెంచి 150 పడకలుగా చేశామన్నారు. ఈ నియోజకవర్గంలో 29 రోడ్లకు పాట్ హోల్ పనులు పూర్తి చేశామన్నారు.ప్రతి ఇంటిలో ప్రతి కుటుంబానికి పథకాలు అందుతున్నాయని మహిళలు ఆనందంగా చెబుతున్నారని అన్నారు. అలాగే పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఎం ఎస్ ఎం ఈ లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గం లో ప్రధానంగా ఉన్న త్రాగునీటి సమస్యను త్వరలో పూర్తిగా పరిష్కరించనున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో అధికారులు, మార్గదర్శులకు, బంగారు కుటుంబాలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in



# 104 వాహనాలతో మెరుగైన వైద్యం అందించాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ ఈబీ దేవి



**అనంతపురం వైద్యం, సూర్య వాస్తవం, నవంబర్ 12:** అనంతపురంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఈబీ దేవి తన కార్యాలయంలో 104 వాహనాల సేవలకు సంబంధించి సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈబీ దేవి మాట్లాడుతూ 104 సిబ్బంది సమయపాలన పాటించాలని ఉదయం 9 నుంచి సాయంత్రం4గంటల దాకా వాహనంతోపాటు సంబంధిత సిబ్బంది వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, కంప్యూటర్ ఆపరేటర్, ల్యాబ్ టెక్నీషియన్, ఫీల్డ్ సిబ్బంది, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశాలు తప్పకుండా ఉండి క్యాంపు నిర్వహించే స్థలానికి ప్రజలకు మొబ లైజేషన్ చేయాలని అన్ని వైద్య చికిత్సలు నిర్వహించి ఏ రోజుకు ఆరోజు ఆ యాప్ నందు రిపోర్ట్స్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. వైద్య సేవలు ముఖ్యముగా గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలు ,దీర్ఘ వ్యాధిగ్రస్తులు, షుగర్, బిపి,మొదలగు వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే క్యాంప్ నిర్వహించు గ్రామాలలో స్కూల్ పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించి వారికి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు వైద్య సిబ్బంది ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4, గంటల లోపల శిబిరాలలో లేకపోయినా మరియు యాప్ లో రిపోర్ట్ చేయకపోయిన తగిన చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.విష్ణుమూర్తి, 104 వాహన జిల్లా మేనేజర్ కిశోర్ నాయుడు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 12:** నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్‌లో జనసేన పార్టీ సూళ్లూరు పేట నియోజకవర్గ ఇన్చార్జ్,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఏర్పాటు చేసిన నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని బుధవారం రాష్ట్ర హస్తకళ అభి వృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు వారికి ఘన స్వాగతం పలికి,గజమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా హస్తకళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ నిబద్దలతో పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేసిన ఉయ్యాల ప్రవీణ్ సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని అన్ని అంగులతో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్లా కృష్ణారావు,నాయకులు గిండి సతీష్,బాలుశెట్టి, పలువురు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## పుచ్చకాయలమాడలో ఘనంగా గృహప్రవేశాలు



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 12:** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పేదలకు పక్క గృహాల గృహప్రవేశం. కార్యక్రమానికి పుచ్చకాయలమాడ గ్రామంలో పాల్గొన్నరూ పత్తికొండ శాసనసభ సభ్యులు కే.ఈ శ్యామ్ కుమార్. ఈ కార్యక్రమంలో భాగంగా.... పత్తికొండ నియోజకవర్గంలోని పుచ్చకాయలమాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇళ్లలో గృహ ప్రవేశాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, ఆర్డీఓ భరత్ నాయక్ , హౌసింగ్ డి.ఈ,లపాల్గొని లబ్ధిదారుల చేత గృహ ప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... -మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కూటమి ప్రభుత్వం మరో ముఖ్యమైన హామీని నెరవేర్చింది. రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు అందించే “అందరికీ ఇళ్లు” పథకంలో భాగంగా ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించిందనీ “పేదల గృహసాధనం కల సాకారం చేయడమే మా ప్రభుత్వ ప్రాధాన్యం. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారుల చేత గృహ ప్రవేశాలు చేయించడమే విశేషం అనీ..రాష్ట్రంలోని ప్రతి అర్హుల కుటుంబానికి ఇల్లు కేటాయించే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భరత్ నాయక్,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు పత్తికొండ సొసైటీ చైర్ పర్సన్ చందోలి రంగప్ప , డి ఎల్ డి ఓ ఎంపీడీవో గృహ నిర్మాణ శాఖ అధికారులు,మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి

### ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్



**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 12:** నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోపాటు పాలక మండల సభ్యులు రైతుల సంక్షేమానికి కృషి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, రాష్ట్ర హస్త కళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ లు అన్నారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఏఎంసీ పాలకమండల ప్రమాణ స్వీకార మహోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత నాయుడుపేట ఏఎంసి చైర్మన్‌గా ఉయ్యాల ప్రవీణ్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే పాలకమండల్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కూటమి నాయకులు,కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వైసీపీ పాలనలో ఏ తప్పు చేయని సీఎం చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా నిలిచారని తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ తనను సొంత చెల్లెలు లాగా భావించి కూటమి అభ్యర్థి అయిన తన గెలుపుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కూటమిపానాలలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఏఎంసీ పాలకమండలి కి శుభాకాంక్షలు తెలియజేశారు. కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఏ రాజకీయ సంబంధం లేని వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుందని ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన మాట నిలబెట్టుకుంటున్నారని తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేసి,నిజాయితీగా ప్రజలకు సేవ చేసే వారికి పదవులు ఇస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ను కూటమి నుండి నాయుడుపేట ఏఎంసీ చైర్మన్గా నియమించడం జరిగిందన్నారు. నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. నూతన ఏఎంసీ పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,మాజీ మంత్రి పరసారత్నం లు మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమమే అజెండాగా పనిచేసి కూటమి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఏఎంసీ పాలకమండలికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,ఏఎంసి వైస్ చైర్మన్ కేగోపాల్, శ్రీకాళహస్తి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్,పెళ్లకూరు ఓజిలి మండలాల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,విజయ్ కుమార్ నాయుడు,కురుగొండ పీఏసీఎస్ అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య, జనసేన పార్టీ నాయకులు దినేష్, మోహన్,అట్ల కృష్ణారావు,గిండి సతీష్ బాలు శెట్టి,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, బిజెపి పట్టణ అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పలుకూరు ముత్యాలయ్య, మొండెం బాబు,గోను బాబు,బల్లి ముత్యాలయ్య, పలువురు ఏఎంసీ డైరెక్టర్లు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడిన ప్రతి నాయకుడికి గుర్తింపు

### వీరేంద్ర నాయుడుకి ఎంఎస్ ఎం ఈ డైరెక్టర్ పదవి ఇవ్వడంపై ఎమ్మెల్యే ప్రశాంతమ్మ శుభాకాంక్షలు



**నెల్లూరు, సూర్య వాస్తవం, నవంబర్ 12:** తెలుగుదేశం పార్టీలో కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పార్టీ అధిష్టానం తప్పకుండా న్యాయం చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. అందుకు నిదర్శనమే వీరేంద్ర నాయుడుకి ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ గా పదవి ఇవ్వడమేనని చెప్పారు. ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ గా పదవి రావడం పై ఇందుకూరుపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, అతని అనుచరులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రశాంతమ్మను విపిఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కోవూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే లక్ష్యంగా వీరేంద్ర నాయుడు పని చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా వీరేంద్ర నాయుడికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో జెండా మోసిన, ఓర్పు కలిగిన నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. వీరేంద్ర నాయుడు మాట్లాడుతూ తనకు పదవి రావడంలో అన్ని విధాలా సహకరించిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటిదాకా ఒక అపోహ ఉండేదని, పాత నాయకుల్ని పట్టించుకోవట్లేదనే అపోహ ఈ పదవితో పోయిందన్నారు. పాత తరం నాయకులకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చాలా ప్రాధాన్యత ఇస్తున్నారు వెల్లడించారు. తనకు లభించిన పదవి ద్వారా కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూనే ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గానికి మరింత వన్నె తెచ్చేలా పని చేస్తామన్నారు. పాత నాయకులకు న్యాయం చేసే విధంగా ప్రశాంతమ్మ దంపతులు ఎంతో కృషి చేశారని వెల్లడించారు. ఇందుకూరుపేట మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం : కిలివేటి సంజీవయ్య




**సూళ్లూరుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 12:** వైసిపి ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను వైసిపిప్రైవేటు చేతులకు అప్పగించే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా బుధవారం సూళ్లూరుపేట పట్టణంలో “వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం” పేరుతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వినాయకుడి గుడి నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య మాట్లాడుతు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, 14 సంవత్సరాలు సీఎంగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఒక్క మెడికల్ కాలేజీని కూడా రాష్ట్రానికి తీసుకురాలేకపోయారని, పేదలకు ఉచిత వైద్యవిద్య, మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేవలం రెండేళ్లలోనే 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని అందులో ఐదు కాలేజీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మరో రెండు 90% పూర్తి అయ్యాయని, మిగిలిన పది కాలేజీలను ప్రభుత్వం పూర్తి చేయాల్సింది పోయి వాటిని ప్రైవేట్ పరం చేయాలనుకోవడం పేదల పట్ల తక్కువచూపు అని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీలు పూర్తి చేయడానికి రూ.4,800 కోట్లు మాత్రమే అవసరం. మూడు లక్షల కోట్ల బడ్జెట్ గల రాష్ట్రం ఈ మొత్తం ప్రజారోగ్యానికి కేటాయించలేదా?” అని ప్రశ్నించారు. వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమం విస్మరించి, స్వప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం ఎదుర్కొంటుందని తెలిపారు. “ప్రజల మద్దతుతో ఈ పోరాటం ప్రభుత్వం వెనక్కి తగ్గే వరకు కొనసాగుతుంది” అని సంజీవయ్య చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏఎంసీ డైరెక్టర్‌గా గోను బాబు ప్రమాణ స్వీకారం

**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 12:** ప్రజాసేవ పట్ల అంకితభావంతో నిలిచిన నాయకుడు గోను బాబు గారు, నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్గా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. పేదల మనసుల్లో స్థానం సంపాదించిన ఆయన జీవన ప్రయాణం సేవా తపనతో నిండినది. భీమవరం గ్రామ ఉపసర్పంచ్‌గా, మండల ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా ప్రజల



మధ్య నిరంతరం పనిచేస్తున్న గోను బాబు గారు, రైతుల సంక్షేమం, పేదల అభివృద్ధి పట్ల తన కట్టుబాటును మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కొత్త పదవిలో రైతుల సమస్యల పరిష్కారం, మార్కెట్ సదుపాయాల విస్తరణ, అభివృద్ధి చర్యలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రమాణ స్వీకార వేడుకలో ప్రజల సందడి, ఆత్మీయుల ఆనందం ఉత్సవ వాతావరణాన్ని సృష్టించింది. ప్రజానాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై గోను బాబు గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గోను బాబు గారు మాట్లాడుతూ “ప్రజల విశ్వాసమే నాకు అతిపెద్ద బలం. పేదల సమస్యలను పరిష్కరించడం, రైతుల జీవితాల్లో వెలుగు నింపడం నా జీవిత లక్ష్యం. మన రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి గారి మార్గదర్శకత్వం,





సూళ్లూరుపేట తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం గారి మార్గనిర్దేశం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గారి నాయకత్వంలో ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టడానికి కట్టుబడి ఉన్నాను. ప్రజల అభీష్టాలను నెరవేర్చే దిశగా అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. నా పట్ల చూపిన ప్రేమకు, నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోను బాబు గారిని పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు అభినందించారు. వారిలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఎస్‌సీ సెల్ నాయుడుపేట అధ్యక్షుడు, టీడీపీ యువ నాయకులు గోను నవీన్ కుమార్, కళ్లూరు మోహన్, నెల్లూరు జిల్లా జనసేన కార్యదర్శి అల్లం బాబు, జనసేన నాయకులు రాకేశ్, గంగాధర్, వాకాడు మండల సీనియర్ జనసేన నాయకులు చంద్ర, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌కి ఆత్మీయ స్వాగతం



**కర్నూలు, సూర్య వాస్తవం, నవంబర్ 12:** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి బుధవారం ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు.విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కి ఉదయం 11 గంటలకు విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లు కర్నూలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి రాయలసీమ యూనివర్సిటీకి బయలుదేరారు.

# గుత్తిలో ఎన్టీఆర్ గృహాలు ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు





**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 12:** గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో పార్ల మెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గుత్తి పట్టణ సమీపంలోని నేమతాబాద్‌లో నూతన మూడు లక్షల ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ 2014 నుంచి 2019 మధ్యలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిరుపేదలకు ఇల్లు అందించాలని ఉద్దేశంతో ఎన్టీఆర్ గృహాలను నిర్మించడం జరిగింది. కానీ 2019లో గవర్నమెంట్ కోల్పోయిన తర్వాత ఎన్టీఆర్ గృహల నిర్మాణం ఆగిపోయింది. జగన్ 2019 లో గెలిచినా అప్పటి జగన్ ప్రభుత్వం మళ్లీ ఎన్టీఆర్ గృహాల వైపు కూడా చూసిన పాపను పోలేదు మళ్లీ తిరిగి 2024లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలి చేందుకు ఈరోజు మూడు లక్షల రూపాయల ఎన్టీఆర్ గృహాలను లబ్ధిదారులకు అందించడం జరి గిందని ఈ సందర్భంగా పేదల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచె రువు ప్రతాప్,హౌసింగ్ పీడీ శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పుణ్యవతి, హౌసింగ్ డిఈ షాషావలి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, ఏఈ సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది, గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి



**ఆదోని, సూర్య వాస్తవం, నవంబర్ 12:** ఆదోని మండలం నాగులాపురం అంగన్వాడీ కేంద్రంలో అపరిశుభ్రమైన ఆహారం తిని అస్వస్థతకు గురైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం నాయకులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలను పరామర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

# రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, నవంబర్ 12 :** రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం గుత్తి మండలంలోని కరిడికొండ, ఊబిచెర్ల గ్రామాల్లోని చీనీ, బంతి పూల, దానిమ్మ తోటలను సందర్శించి, రైతులతో ముచ్చటించి, ఆయా ఉద్యాన పంటలలోని సాధక బాధలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ డ్రిప్ పరికరాలను సక్రమంగా వినియోగించాలని, రైతులు డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులను వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని ఏపిఎంఐపి పిడిని ఆదేశించారు. చీని పంటలో కొత్త రకాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేయాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.





ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుత్తి కోటలోని బ్రిటిష్ సమాధులను, దత్త మండలాల కలెక్టర్ మన్రో సమాధిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. గుత్తి కోటకు రోడ్డు మార్గాన్ని మ్యాప్ ద్వారా పరిశీలించి తక్కువ ఖర్చుతో పురాతన కట్టడాలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేసేలా ప్రణాళికను రూపొందించాలని పురావస్తు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పార్కింగ్ చేసిన వాహనానికి నిప్పు



**నంద్యాల, సూర్య వాస్తవం, నవంబర్ 12:** కొలిమిగుండ్ల మండలం ఎర్రగుడిలో పోలు సురేశ్ అనే వ్యక్తి తన పశు వుల షెడ్డు వద్ద పార్కింగ్ చేసిన బొలెరో వాహనానికి గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో టార్పాలిన్ పట్టాతో పాటు కారు పాక్షికంగా దెబ్బతిన్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేశ్ బాబు తెలిపారు. దుండగులు వాహనాన్ని కప్పి ఉంచిన టార్పాలిన్ పట్టాను తొలగించి నిప్పు పెట్టినట్లు సమాచారం.

# పత్తికొండలో కంగాటి శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ ర్యాలీ







**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 12:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఈరోజు పత్తికొండ పట్టణంలో బహిరంగ ర్యాలీ నిర్వహించారు. శ్రీదేవమ్మ స్వగృహం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు పాల్గొని ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ "ప్రైవేటీకరణ రద్దు చేయాలి –విద్య మన హక్కు, ధనవంతుల సొత్తు కాదు!" అంటూ నినాదాలు చేశారు. నాలుగు స్తంభాల కూడలిలో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ "వైద్య విద్య అనేది కేవలం ధనవంతుల పిల్లలకే పరిమితం కాకూడదు. వైఎస్ జగన్ సాధారణ ప్రజల కోసం, పేద పిల్లల కోసం తీసుకువచ్చిన వైద్య విద్యా విధానం ప్రపంచంలోనూ ఆదర్శంగా నిలుస్తోంది. అటువంటి పథకాలపై ప్రైవేటు కుట్రలు పన్నుతున్నాయి. విద్య, ఆరోగ్యం వ్యాపారాలుకావు ఇవి ప్రజల ప్రాథమిక హక్కులు. జగన్ గారి నాయకత్వంలో ప్రజల హక్కుల కోసం మేము ఎల్లప్పుడూ పోరాడుతాం" అని స్పష్టం చేశారు. వైద్య విద్యా ప్రైవేటీకరణ అంటే పేద విద్యార్థుల కలలను నాశనం చేయడమే. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అనేక కుటుంబాలకు కొత్త వెలుగును నింపాయి. ఈ వ్యవస్థను బలహీనపరచాలని చూస్తున్న వారిని ప్రజలు తిప్పికొడతారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, ముఖ్యంగా యువత మరియు మహిళలు , "జగన్ భరోసా – ప్రజలకే న్యాయం!", "వైద్య విద్యలో వాణిజ్యం వద్దు!" అంటూ గళం విప్పారు. కార్యక్రమం అనంతరం ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం అందజేస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైద్య విద్యను అందరికీ అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి , మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ , జెడ్పిటిసి ఉరుకుందమ్మ, ఎంపీపీ నారాయణ దాస్,జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అనుబంధ కమిటీ సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు, మద్దికెర, వెల్దుర్తి, క్రిష్ణగిరి, తుగ్గలి మండలాల జడ్పీటీసీ లు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, జిల్లా కమిటీ నాయకులు, పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు,సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నెల్లూరు, సూర్య వాస్తవం, నవంబర్ 12:** ఈ నెల 14 నుండి 20 వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారతపై చర్చా గోష్టి తదితర కార్యక్రమాలతోపాటు విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా తో కలసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

# కార్యకర్తలే పార్టీ దిశ దశ నిర్దేశకులు

- స్థానిక సంస్థల్లో గెలుపుకు అందరూ పని చేయాలి
- మెడికల్ కాలేజీల్లో ఉత్తమ ఉద్యో బోధనకి చంద్రబాబు ప్రయత్నం
- భాషా పరిజ్ఞానం లేని మాజీ ఎమ్మెల్యే టీడీపీపై విమర్శలు చేయడం హాస్యాస్పదం
- కమిటీల సభ్యుల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు

**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 12:** పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే దిశాదశా నిర్దేశకులని ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు అన్నారు. పత్తికొండ టిడిపి కార్యాలయంలో బుధవారం మండల కమిటీ, గ్రామ కమిటీ, యూనిట్, క్లస్టర్, బూత్ సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారఈ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వైసిపి నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేయడంతోపాటు వేధింపులకు గురిచేసారన్నారు. ఆరాచకలకు ఎదురొడ్డి 2024 ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు పార్టీ గెలుపుకు కృషి చేశారని... ఈ చారిత్రాత్మక విజయం కార్యకర్తల కృషి ఫలితమేనన్నారు. వివిధ కమిటీల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులు కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని వి లం వ్ు ని చ్చా ు ర ం . రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు కాడ ఉన్న మెడికల్ కాలేజీల్లో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించేందుకు చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారన్నారు. దాన్ని తప్పుగా చిత్రీకరిస్తూ వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారన్నారు. పత్తికొండలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కనీస భాషా పరిజ్ఞానం లేకుండా మాట్లాడాలని కనీసం పేపర్లో రాసుకొని మాట్లాడితే వినేవారికి అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మండల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జయమ్మ



**కుందుర్పి, సూర్య వాస్తవం, నవంబర్ 12:** పాఠశాల విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడంలో కుందుర్పి మండలం కరిగానిపల్లి స్కూల్ టీచర్ చిలుక జయమ్మ కృషిని అభినందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ అవార్డుతో సత్కరించింది. బుధవారం నాడు రాష్ట్ర మంత్రి యండి ఫారూఖ్ చేతుల మీదుగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు ఆమె అందుకున్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# 'బుల్లెట్' స్పీడ్‌తో..!

### శత జయంతి ఉత్సవాల పనుల పరిశీలన
### సకాలంలో పనులు పూర్తి చేయాలని
### జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశం

**శ్రీసత్య సాయి బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 12:** శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాల పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా.. తమ హోదాలను మరచి... ద్విచక్ర వాహనంపై బుధవారం పుట్టపర్తిలో విస్తృతంగా పర్యటించి పనులను పరిశీలించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా... పుట్టపర్తిలో చేపట్టిన వివిధ పనులను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ 'బుల్లెట్' ద్విచక్ర వాహనంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ను వెనక కూర్చోబెట్టుకొని... పుట్టపర్తి లోని పెట్రోల్ బంక్ వద్ద నుంచి మొదలుపెట్టి, పెరేడ్ గ్రౌండ్ దారిలో ఎడమవైపు పార్కింగ్ ఏరియా, పోలీస్ పెరేడ్ గ్రౌండ్, వెస్ట్ గేట్ వద్ద చింత తోపు, చిన్నపల్లి స్కూల్ వద్ద పార్కింగ్ ఏరియాలలో చేస్తున్న ఏర్పాట్లను, భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్ మరియు ఎస్పీలు పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కింగ్ ఏరియాలలో మరుగు తాత్కాలిక మరుగు దొడ్లు, త్రాగునీరు, ముఖ్యంగా లైటింగ్ ఏర్పాట్లను 13వ తేదీలోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్తు, పంచాయతీ శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసి పారిశుద్ధ్యాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఎయిర్ పోర్టు, హెలిపాడ్, రైల్వే స్టేషన్, కర్ణాటక నాగేపల్లి నుంచి పుట్టపర్తి వచ్చే రోడ్డు, ఎయిర్



పోర్ట్ నుంచి గణేష్ సర్కిల్ వరకు రోడ్డు పక్కన జంగిల్ క్లియరెన్స్ చేసి, చెత్తను, విరిగిపోయిన కొమ్మలను తొలగించి అద్దంలా ఉంచాలని సూచించారు. చిత్రావతి నది ఆవలి వైపు చదును చేసి, గ్రావెల్ వేసి అభివృద్ధి చేయాలన్నారు. పార్కింగ్ ప్రదే శాల వద్ద కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు బయట ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను ఎక్కడెక్కడ పార్కింగ్ ఏరియాలలో ఉంచాలో తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అక్కడ ఒక హెల్ప్ డెస్క్, పురుషులు, మహిళలకు విడివిడిగా తాత్కాలిక మరుగుదొడ్లు, అవి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియా వద్ద అవసరమైన మేరకు లైటింగ్ ఉండాలని సూచించారు. అలాగే 24- 7 ప్రకారం త్రాగునీరు అందుబాటులో ఉంచాలని ఇందుకు షిఫ్టులవారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారు లను ఆదేశించారు. ప్రతిచోట ఫుడ్ అరేంజ్మెంట్స్ ఉండాలని, ఆహారం తిన్న తర్వాత ఎక్కడపడితే అక్కడ పడి వేయకుండా డస్ట్ బిల్స్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పబ్లిక్ హెల్త్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం హిల్ యు స్టేడియంలో జరుగుతున్న పనులను కలెక్టర్ మరియు ఎస్పీలు పరిశీలించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆర్టీఓ కరుణసాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహ, డిపిఓ సమత, తహసీల్దార్ కళ్యాణ్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ని కలిసిన ఏపీ హైకోర్టు న్యాయవాది దీపక్ దయానందన్



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, నవంబర్ 12:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది డా. దీపక్ దయానందన్ విజయవాడలో రాష్ట్ర మానవ వనరులు, విద్య సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజా సంక్షేమం, విద్యా సంస్కరణలు, సమాజ అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై చర్చలు జరిగాయినీ. ఆయన తెలియజేశారు. రాష్ట్ర విద్యా వ్యవస్థను సామాజిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి 'ప్రగతిశీల విధానాలు అవసరం' అనే విషయాన్ని డా. దయానందన్ మంత్రి కి వివరించారు.అలాగే బాస్ ఫౌండేషన్ యొక్క దృష్టికోణం, సేవా కార్యక్రమాలు, ప్రజా ప్రయోజన ప్రాజెక్టుల గురించి కూడా తెలియజేశారు.ఈ ఫౌండేషన్ విద్య, ఆరోగ్యం, న్యాయం, ప్రకృతి సమానత్వం రంగాల్లో చేస్తున్న కృషిని మంత్రి నారా లోకేష్ అభినందించి, భవిష్యత్ కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు.

## ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలు



**ధర్మవరం, సూర్య వాస్తవం, నవంబర్ 12:** ధర్మవరం పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ చంద్రమణితో సిబ్బందితో మాట్లాడుతూ, అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బెల్ట్ షాపులను తక్షణమే మూసేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీరామ్ కూడా పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కోట్ల, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్





**ప్యాపిలి, సూర్య వాస్తవం, నవంబర్ 12:** డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో డి రంగాపురం, రాచావాండల్లా పల్లి, మామిళ్ళపల్లి రంగాపురం, జక్కసాని కుంట్ల గ్రామాలలో పి యం వై జె ఏ పథకం కింద పేదవారికి పథకం కింద నూతన గృహప్రవేశాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలాగే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నూతన గృహప్రవేశాలు చేపట్టడం జరిగింది అలాగే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగాప్రధాన మంత్రి ఆవాస్ యోజన- బీఎల్సీ కింద నిర్మించిన 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళు ,, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లలో లబ్దిదారులు గృహప్రవేశాలు చేయించారు.మొత్తంగా 3,00,192 ఇళ్లకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గృహప్రవేశాలు జరిపించారు. ఎన్నికల మేనిఫెస్టో అమల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరో హామీని నేరవేర్చింది. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లులేని పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ హామీ అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణం పూర్తిచేసిన ఈ ఇళ్లలో ఒకేమారు లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 3 లక్షల ఇళ్లలో లబ్దిదారుల గృహ ప్రవేశాలు చేయడం జరిగింది. పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత 2014 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేసింది. 2.73 లక్షలమంది లబ్దిదారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టింది. గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ల నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశలవారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించింది. ప్రస్తుతం పూర్తిచేసిన ఈ ఇళ్లనే కాకుండా.. మరిన్ని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రాప్తాడులో అన్న క్యాంటీన్ పనులు 90 శాతం పూర్తి

- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు, సూర్య వాస్తవం, నవంబర్ 12:** కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన అన్న క్యాంటీన్ పనులు రాప్తాడు మండల కేంద్రంలో శర వేగంగా సాగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర పనులు పూర్తయ్యాయన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ నాణ్యతను కూడా పరిశీలిం చారు. అనంతరం రాప్తాడు పంచాయతీలో 50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు మండల కేంద్రంలో పేదలకు ఉపయోగపడే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు



చేయాలన్నది మొదటి నుంచి అనుకుంటున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అన్న క్యాంటీన్ మంజూరు చేశారన్నారు. 61 లక్షల రూపాయలతో ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. జులై 4వ తేదీన పనులు ప్రారంభించామని... ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 10 శాతం కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామన్నారు. పేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాప్తాడు మండల కేంద్రానికి ప్రతిరోజు వందలాదిమంది వచ్చి వెళుతుంటారని.. వారికి కూడా ఉపయోగపడే విధంగా క్యాంటీన్ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు అన్నం పెట్టే ఈ క్యాంటీన్లను కూడా మూసివేసారని.. అందుకే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోండి

- నిజాముద్దీన్ కుటుంబాన్ని ఆదుకోవాలి : కేవీపీఎస్



**డోన్, సూర్య వాస్తవం, నవంబర్ 12:** పట్టణంలో అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రజలు డబ్బులు చెల్లించినా, చెల్లించ లేదంటూ, వడ్డీ చక్రవడ్డీల రూపంలో ప్రజలను పీడిస్తున్న అక్రమ వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. బుధువారం అక్రమ వడ్డీ వ్యాపారుల పీడన కారణంగా ఆరోగ్యం మొత్తంగా చెడిపోయి, షుగర్ ఎక్కువై, కాలు తీసేసినా చూపించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతూ కర్నూలు మెడికవర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న నిజాముద్దీన్ ను కెవిపియస్ ప్రతినిధి బృందం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ డోన్ పట్టణం లో ఉండే వడ్డీ వ్యాపారి బండల ఈశ్వరయ్య, నూర్జహాన్ కు లక్ష రూపాయలు అప్పు ఇచ్చి, లక్ష 50 వేలు వడ్డీతో సహా తీర్చినా.. ఆమె కుమారుడు నిజాముద్దీన్ ఉద్యోగి కావడంతో జామీన్ పేరుతో ఖాళీ బాండ్ పై సంతకం పెట్టించుకుని ఆయనకు కూడా అప్పు ఇచ్చినట్లుగా కోర్టుకు వేసి, ఒక్కరూపాయి జీతం ఇంటికి వెళ్లకుండా అటాచ్మెంట్ పెట్టి మొత్తం లాగేసుకుంటున్నాడన్నారు. ఇలాంటి అక్రమ వడ్డీ వ్యాపారులపై కట్టమీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఏసురాజు, డోన్ పట్టణ కార్యదర్శి రాజ్ కుమార్, మంత్రాలయం మండల నాయకులు సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డోన్‌లో రైల్వే మార్గం తాత్కాలికంగా మూసివేత



**డోన్, సూర్య వాస్తవం, నవంబర్ 12 :** డోన్ పట్టణంలో కర్నూలు వైపు రైల్వే ట్రాక్ మరమ్మత్తుల కారణంగా నవంబర్ 12 రాత్రి 9 గంటల నుండి నవంబర్ 17 సాయంత్రం 6 గంటల వరకు మార్గాన్ని మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రజలు ఈ వ్యవధిలో ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

## ధరల పట్టిక బోర్డు ఏర్పాటు చేయండి

**నంబుల పూలకుంట, సూర్య వాస్తవం, నవంబర్ 12:** స్థానిక మీసేవ కేంద్రం నందు ధరల పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ దేవేంద్ర నాయక్ నిర్వాహకులకు తెలియజేశారు బుధవారం ఆకస్మికంగా మీసేవ కేంద్రంలో తాసిల్దార్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా మీసేవ కేంద్రంలో ధరల పట్టిక బోర్డు లేకపోవ దంతో మూడు రోజుల లోపల ధరల పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని నిర్వాహకులకు తెలియజేశారు ధరల పట్టికలో సూచించిన ధరలను మాత్రమే ఇవ్వాలని ప్రజలకు తెలియజేశారు.



## పేదలందరికీ పక్కా ఇల్లు నిర్మిస్తున్నాం

• ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, సూర్య వాస్తవం, నవంబర్ 12:** కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశలో భాగంగా కదిరి అర్బన్ లో నిరుపేదలకు, నిరాశ్రయులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పక్కా ఇల్లు నిర్మించాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కదిరి మున్సిపల్ పరిధిలోని 1వార్డు లో ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వం, మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిరుపేదలకు గృహ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి, గృహ నిర్మాణ పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి లబ్ధిదారులకు పేరుపేరునా గృహ నిర్మాణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు అందులో భాగంగా కదిరి అర్బన్ లో 387 మందిని ఎంపిక చేశారు, అందులో భాగంగా మునిసిపల్ పరిధిలోని ఒకటి రెండు వార్డుల్లో అత్యధికంగా వందకు పైగా ఎంపిక చేశారు, ఈ సందర్భంగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలందరికీ గృహ నిర్మాణం కార్యక్రమం ద్వారా ఎంతోమేలు జరుగుతుంది అని పేర్కొన్నారు, రాష్ట్ర, కేంద్ర, ప్రభుత్వం డబ్బులు ఇంజన్ రీతిలో అభివృద్ధిని పరుగు బాటలో పయనిస్తూ ప్రతిపక్షాల సైతం నెవ్వరపోయే విధంగా కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారని ప్రశంసించారు , గత ప్రభుత్వ పాలకులు చేసిన తప్పులు తెలుసుకొని ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారు అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాద్నిషా ,రాష్ట్ర స్వచ్ఛభారత్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, కౌన్సిలర్ గంగాభవాని, తెలుగు మహిళా నాయకురాలు ఎస్సీ సెల్ ప్రేమలత, మహిళా నాయకురాలు ఉమాదేవి , కుటాగుళ్ళ నాయకులు గంగరాజు అక్బర్, కుటాగుళ్ల ప్రజలు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీటి వృథాను అరికడదాం




**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 12:** నీటి సంరక్షణను చేపడుదాం నీరును వృథా చేయకుండా అరికడదామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ లో భాగంగా బుధవారం ఏపీ మోడల్ స్కూల్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి కొత్తపల్లి గ్రామంలో నీటి సంరక్షణ నీరు వృధా నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ఇళ్లల్లో నీళ్లు వృధా కాకుండా అరికట్టాలని అలాగే ప్రభుత్వం ఇస్తున్న కుళాయిలు నీరు పైపులు వాటర్ ట్యాంకులు లీకేజ్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరాల రమేష్ ఉపాధ్యాయులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌గా ఉయ్యాల ప్రవీణ్ ప్రమాణ స్వీకారం



**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 12:** నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ప్రమాణ స్వీకారం చేశారు.బుధవారం నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఏఎంసీ చైర్మన్ గా ఉయ్యాల ప్రవీణ్,వైస్ చైర్మన్ గా కె గోపాల్, పలువురు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ తనను ఏఎంసీ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్,ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,కూటమి పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. అనంతరం నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని గ్రామాల్లో లింకు రోడ్లు నిర్మించేందుకుగాను అవసరమైన రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ





**శ్రీ సత్యసాయి బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 12:** రాజకీయాలకతీతంగా, కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతింటి కల నెరవేర్చడమే తమ ప్రభుత్వం బాధ్యతని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. బుధవారం పుట్టపర్తి నియోజకవర్గం పెడపల్లి గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మందికి ఇళ్లను నిర్మించి.. ఇంటి తాళాలను నేడు లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లాలో శ్రీకారం చుట్టగా. ఈ పథకంలో భాగంగా నేడు పుట్టపర్తి నియోజకవర్గం పెడపల్లిలో PMAY (U) 2.0 ద్వారా ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారుల సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇంటి పత్రాలను, తాళాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి తదితరులు కూడా లబ్ధిదారులకు ఇంటి పత్రాలను అందజేశారు. అలాగే పిఎంఏవై (అర్బన్)లో భాగంగా 2024- 25 అర్హులైన లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రివర్యులు సవితమ్మ మాట్లాడుతూ... ఎన్నికల హామీల్లో భాగంగా మరో హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందన్నారు. అందరికీ అవాసం పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇళ్లు లేని పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని ఎకల్లో హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ... పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నామన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి, మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించి ఎక్కడ ఎలాంటి లోటుపాటులు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఈ వేదిక ద్వారా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇది ఒక మంచి ప్రభుత్వం అని చెప్పడానికి మరొక నిదర్శనంగా రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల పండగ చేసాం. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా... పింఛన్ల పండగ చేశాం. దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్లు ఇచ్చాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. మహిళా పక్షపాతి అయిన ముఖ్యమంత్రి స్త్రీ శక్తి పథకం ద్వారా.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. ఉచిత ఇసుక ఎక్స్ఛేంజ్ పాలసీ కూడా తీసుకువచ్చాం. ఉపాధి హామీ ద్వారా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాం. పాట్ హోల్ ద్వారా రోడ్లపై గుంతలు పూడ్చి వేసాం. జాతీయ రహదారుల పనులు ఇరిగేషన్ పనులు మొదలయ్యాయి. ఈ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు, పరిశ్రమలు తెచ్చింది, కియా పరిశ్రమ తెచ్చి ఉపాధి కల్పించింది చంద్రబాబు నాయుడు. నిన్నటి రోజున రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల పండుగ జరిగింది.. ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఉండాలని, ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. 2014-19లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన వ్యక్తిగత, టిడ్కో ఇళ్లను గతంలో గాలికి వదిలేశారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల గృహప్రవేశాల పండుగ జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎస్సీలకు ఎస్టీలకు రూ 75వేల, బీసీలకు రూ.50వేలు అదనంగా ఇచ్చి ఇల్లు పూర్తి చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఉన్నతమైన విద్య, అన్ని సౌకర్యాలు కల్పించాలని మంచి సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. దీనిపై కొంతమంది అనవసరంగా రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వివరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పథకాలకు నిధులు తేవడంలో, పనులను అమలు చేయడానికి, స్థానిక శాసనసభ్యురాలు మరియు మాజీ మంత్రివర్యులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... అందరికీ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుటుంబంలోని వారందరూ ఆనందోత్సాహాలతో, ఆయురారోగ్యాలతో జీవితంలో ఇంకా మంచిగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో కొత్తగా ఇండ్లు పూర్తి చేసుకున్న 8086 మందికి లబ్ధిదారులకు ఆయా నియోజకవర్గాలలో గృహప్రవేశాలు ఇంటి తాళాలు అందజేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. అదేవిధంగా అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పిఎంఏవై అర్బన్ 2.0లో భాగంగా రూ.2.50 లక్షలను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకను అర్హులైన లబ్దిదారులు ఎవరైనా ఉంటే PMAY (Gramina) ఆవాస్ ప్లస్ 2024 యాప్ నందు దరఖాస్ చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఇండ్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకొని ఇంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. అర్హులైన ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఆ దిశగా అధికారులు కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి కె.వెంకటనారాయణ, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### ఫేస్ వాష్ అండ్ గోను పరిశీలించిన ఎస్పీ అజిత వేజెండ్ల






**నెల్లూరు, సూర్య వాస్తవం, నవంబర్ 12:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు రాత్రిపూట తిరిగే ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లు మరియు ఇతర వాహనదారులను అప్రమత్తం చేస్తూ, హైవే పై వాహనాల వేగాన్ని తగ్గించడానికి ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా సురక్షిత ప్రయాణం కొరకు ముందస్తు చర్యలులో భాగంగా పోలీస్ అధికారులు తన సిబ్బందితో అర్ధరాత్రి దాటాక, తెల్లవారు జామున వచ్చే వాహనాలు నడిపే డ్రైవర్లను ఆపి, వారిని నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు.అందులో భాగంగా జిల్లా యస్.పి. గత రాత్రి వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద రాత్రి సమయంలో ప్రయాణించే వాహనాల డ్రైవర్‌లకు స్వయంగా ముఖం కడిగించి, అవగాహన కల్పించిన యస్.పి. రాత్రి సమయంలో డ్రైవర్లలో నిద్ర మత్తు, అవగాహన లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు తగ్గించడం, వారి భద్రతా అవగాహన పెంచడమే ప్రధాన ఉద్దేశ్యం. టోల్ ప్లాజా, ప్రధాన జంక్షన్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద నియమించిన పోలీసు బలగాలు, రాత్రి సమయంలో ప్రయాణించే వాహనదారులను ఆపి, వారికి ఫేస్ వాష్ చేయించడం జరిగింది. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు నిద్ర వస్తున్నట్లు అనిపిస్తే, వాహనాన్ని పక్కన నిలిపి కాసేపు విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. రోడ్డుపై ఉన్న స్పీడ్ లిమిట్ బోర్డులను గమనించి, ఆ వేగంలోనే%ౢ% వెళ్లడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు. దేశంలో జరిగే 70% కంటే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు అతివేగం వల్లే సంభవిస్తున్నాయి.మద్యం సేవించి వాహనాలు నడపడం ఘోర ప్రమాదాలకు దారితీస్తుంది. డ్రంకెన్ డ్రైవింగ్ పై పోలీసులు కఠినంగా చర్యలు తీసుకుంటున్నారు .మద్యం సేవించి వాహనాలు నడిపరాదని, వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా నిర్దిష్ట వేగంతో గమ్యాన్ని చేరుకోవాలని, డ్రైవర్లకు సూచించారు.నేర నియంత్రణ, ఎటువంటి చట్టవ్యతిరేక అసాంఘీక కార్యకలాపాల గురించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 ద్వారా గానీ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## గాజులదిన్నె ప్రాజెక్ట్ నుంచి హంద్రీనదికి నీటి విడుదల

**ఏమినగురు, సూర్య వాస్తవం, నవంబర్ 12:** గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ నుంచి మంగళవారం హంద్రీ నదికి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యం 4.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 3.9 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. వర్షాల సూచనల నేపథ్యంలో ముందుజాగ్రత్తగా నాలుగో క్రెస్ట్ గేటు ఎత్తి 330 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఎల్ఎల్సీ కాలువ నుంచి 50 క్యూసెక్కుల నీరు జీడీపీకి చేరుతోందని వివరించారు.



# ది గర్ల్ ఫ్రెండ్

## దుర్గ పాత్ర సంతృప్తినిచ్చింది అను ఇమ్మాన్యుయేల్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటించిన "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఇటీవల గ్రాండ్ రిలీజ్ కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించిన "ది గర్ల్ ఫ్రెండ్" సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఈ మూవీలో దుర్గ క్యారెక్టర్ లో నటించిన ఎక్స్‌పిరీయన్స్ తెలిపారు యంగ్, టాలెంటెడ్ హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్.

"ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కోసం ఫస్ట్ ప్రొడ్యూసర్ ధీరజ్ నుంచి కాల్ వచ్చింది. ఆ తర్వాత రాహుల్ కలిసి స్క్రిప్ట్ చెప్పారు. స్క్రిప్ట్, నా క్యారెక్టర్ గురించి విన్న తర్వాత తప్పకుండా ఈ మూవీలో నటించాలని అనిపించింది. అమ్మాయిల గురించి ఒక మంచి విషయం చెప్పే మూవీ ఇది. ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇది గీతా ఆర్ట్స్ సినిమా కాబట్టి బాగా చూసుకుంటారనే నమ్మకం ఉంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు వస్తున్న రెస్పాన్స్ హ్యాపీగా ఉంది. అయితే నేను ఏ సినిమా చేసినా ఆ మూవీకి ఎలాంటి ప్రశంసలు వస్తాయని ఆశించను.

నేను తెలుగు తమిళంలో స్టార్ హీరోలతో నటించాను. పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, నాని, నాగ చైతన్య, శివకార్తికేయన్, కార్తి, విశాల్..ఇలా హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నాను. అయితే నా కెరీర్ లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదు అని ఇప్పుడు రిగ్రెట్ ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ మూవీస్ లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంతృప్తి లభించదు. నాలుగు డ్యాన్స్ స్టెప్స్ వేసి, ఏవో డైలాగ్స్ చెప్పిస్తారు. ఈ రొటీన్ మూవీస్ చేసేప్పుడు నేను రియలైజ్ కాలేదు గానీ ఇకపై అలాంటి మూవీస్ చేయకూడదు అని నిర్ణయించుకున్నా. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి మూవీస్ ను మన సంతృప్తి కోసం, ఏదైనా కొత్తగా నేర్చుకునేందుకు చేశాను.



ఈ చిత్రంలో దుర్గ క్యారెక్టర్ లో నటించాను. ఫస్టాఫ్ లో కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు నా క్యారెక్టర్ ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే భయంవేసింది. కానీ ఆ తర్వాత డైరెక్టర్ రాహుల్ నా క్యారెక్టర్ ను తీర్చిదిద్దిన విధానంతో హ్యాపీగా ఫీలయ్యా. రాహుల్ చాలా సెన్సిటివ్ డైరెక్టర్. నా క్యారెక్టర్ ఒక్కటే కాదు, అన్ని పాత్రలను చేయి పట్టి నడిపించారు. కమర్షియల్ మూవీస్ లో మాతో ఓవర్ యాక్షన్ చేయిస్తారు. దుర్గ పాత్రలో నటించేప్పుడు ఫస్ట్ నేను అలాగే ఓవర్ ఎక్స్ ప్రెషన్స్ ఇస్తూ నటించా. రాహుల్ వచ్చి, ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ టోన్ డౌన్ చేసి యాక్ట్ చేయమని అన్నారు. అలా ఆంథెటిక్ గా, సహజంగా దుర్గ క్యారెక్టర్ లో నటించగలిగాను. నా క్యారెక్టర్ నాతోనే డబ్బింగ్ చెప్పించారు. అమెరికన్ యాక్సెంట్ లో మాట్లాడమన్నారు. దాంతో దుర్గ పాత్ర మరింత నేచురల్ గా స్క్రీన్ మీద కనిపించింది. థియేటర్ లో మూవీ చూశాను. కొన్ని సీన్స్ కైతే అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు.

ఈ చిత్రంలో నాకు అవకాశం వచ్చేసరికే రశ్మికను భూమా పాత్రకు తీసుకున్నారు. నేను భూమా పాత్రలో నటించాలని ఎప్పుడూ అనుకోలేదు. హాలీవుడ్ లో మూవీస్ చూస్తే హీరో హీరోయిన్ విలన్ ఇలా విభజన ఉండదు. ప్రతి ఒక్కరూ కథకు కాంట్రిబ్యూట్ చేసేలా క్యారెక్టర్స్ చేస్తారు. ఈ చిత్రంలో రాహుల్ అలాంటి ప్రయత్నమే చేశారు. అన్ని పాత్రలను జస్టిఫై చేసేలా మూవీ రూపొందించారు. దుర్గలా ఉండాలంటే ముందు అంతా భూమాలాగే ఉంటారు. దుర్గలా ఉండే ధైర్యం మొదట్లోనే ఎవరికీ ఉండదు. పేరెంట్స్, ఫ్రెండ్స్, సొసైటీ ఎవరైనా మనల్ని అర్థం చేసుకోకుంటే సఫోకేషన్ ఫీల్ కలుగుతుంది. ఈ అనుభవం అబ్బాయిలకైనా ఎదురవుతుంది.

కెరీర్ పరంగా అసంతృప్తిగానే ఉన్నా, అయితే నటిగా సంతృప్తి ఉంది. పెద్ద పెద్ద స్టార్స్ తో కలిసి నటించాను. అయితే నాది అవకాశాల కోసం ఆరాటపడే తత్వం కాదు. నాకు వచ్చే సినిమా తప్పకుండా దక్కుతుందని నమ్ముతా. యూఎస్ నుంచి ఇండియాకు వచ్చినప్పుడు నా నేటివ్ ప్లేస్ కేరళకు వెళ్లలేదు. డైరెక్ట్ గా హైదరాబాద్ వచ్చా. అప్పటి నుంచి హైదరాబాద్ వీడలేదు. మలయాళంలో పృథ్వీరాజ్ ఆడుజీవితం సినిమాకు ఆడిషన్ చేశా, కానీ ఆ మూవీ చేయలేకపోయా. మంచి అవకాశం వస్తే మలయాళంలో మూవీ చేస్తా. దీక్షిత్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. తను డెడికేషన్ ఉన్న యాక్టర్. మేము కాంబినేషన్ సీన్స్ కోసం ప్రిపేర్ అయి చేశాం.

ప్రొడ్యూసర్ ధీరజ్ తో గతంలో ఊర్వశివో రాక్షసివో సినిమా చేశాను. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి చిత్రాలు వర్కవుట్ కావాలంటే ధీరజ్ లాంటి మంచి ప్రొడ్యూసర్ ఉండాలి. మంచి టీమ్ కుదరకే గతంలో కొన్ని ఫీమేల్ సెంట్రిక్ మూవీస్ ఆదరణ పొందలేకపోయాయి. మా మూవీలో చూపించినట్లు మహిళకు ఎన్నో కండీషన్స్ ఈ సొసైటీ పెడుతుంటుంది. ఎలా మాట్లాడాలి, ఎలాంటి డ్రెస్ వేసుకోవాలి, ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, పిల్లలు ఎప్పుడు కనాలి..ఇలాంటి షరతులెన్నో వుమెన్ పై ఉంటాయి. మగవారికి ఉద్యోగం, సంపాదన తప్ప మిగతా ఇలాంటి కండీషన్స్ ఏవీ ఉండవు. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్ట్స్ డిస్కషన్స్ స్టేజ్ లో ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేను.



# పంత్, జురెల్‌కు చోటు పక్కా

**కోల్‌కతా:** 14నుంచి ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే తొలిటెస్ట్‌లో చోటుకోసం రిషబ్ పంత్, ధృవ్ జురెల్ నెట్స్‌లో చెమటోడ్చి సాధన చేస్తున్నారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో భారత ఫీల్డింగ్ కోచ్ ర్యాన్ డోస్చెట్ మాట్లాడుతూ.. వీరిద్దరూ తొలిటెస్ట్ బరిలో దిగడం ఖాయమని పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో రిషబ్ పంత్ గాయపడి దీర్ఘకాలం తర్వాత జాతీయ జట్టులో చోటుకోసం ఎదురు చూస్తున్నాడని, దక్షిణాఫ్రికా-ఎతో జరిగిన మ్యాచ్‌లో ధృవ్ జురెల్ సత్తా చాటాడని, ఈ క్రమంలో వీరిద్దరికీ చోటు దక్కకపోతే తాను ఆశ్చర్యానికి గురవుతానని తెలిపాడు. ఇటీవలకాలంలో జరిగిన ఐదు ఫస్ట్-క్లాస్ క్రికెట్ మ్యాచుల్లో ధృవ్ జురెల్ నాలుగు సెంచరీలతో రాణించాడని, దక్షిణాఫ్రికా-ఎపైనా రెండు శతకాలు బాదాడని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. అద్భుత ఫామ్‌లో ఉన్న జురెల్‌ను బెంచ్‌కే పరిమితం చేయాలని తాను కోరుకోవడం లేదని విలేకరుల అడిగిన ప్రశ్నకు సమాధానంగా డోస్చెట్ తెలిపాడు. నితీశ్ కుమార్ రెడ్డి స్థానంలో అతడు బ్యాటర్ కోటాలో చోటు దక్కించుకోవడం ఖాయమని ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతని పేరు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నానన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 22ఏళ్ల నితీశ్ కుమార్ రెడ్డి ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడని, కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే బౌల్ చేశాడని ఈ సందర్భంగా గుర్తు చేశాడు.



- వికెట్ కీపర్ కోటాలో పంత్, నితీశ్ కుమార్ స్థానంలో జురెల్
- టీమిండియా బౌలింగ్ కోచ్ డోస్చెట్ ప్రకటన

విజయ్ హజారే బరిలో రోహిత్

విజయ్ హజారే వన్డే టోర్నీ బరిలో టీమిండియా స్టార్ ఆటగాడు, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ బరిలోకి దిగుతాడని ముంబయి చీఫ్ సెలెక్టర్ సూచన ప్రాయంగా తెలిపాడు. డిసెంబర్ 24 నుంచి జనవరి 8 వరకు జరిగే ఈ టోర్నీలో రోహిత్ శర్మ పాల్గొంటాడని, ఈ ఏడాది ప్రారంభంలో బిసిసిఐ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడకుండా ఉన్న పక్షంలో తప్పనిసరిగా దేశవాళీ లీగ్‌లలో తప్పనిసరిగా ఆడాలని నిబంధనను విధించడమే ఇందుకు ప్రధాన కారణం. దేశవాళీ లీగ్‌లలో ఆడేందుకు రోహిత్ శర్మ ముంబయిలోని శరద్ పవార్ ఇండోర్ అకాడమీలో బుధవారం నుంచి ప్రాక్టీస్ మొదలుపెట్టినట్లు సమాచారం. డిసెంబర్ 3 నుంచి 9 వరకు జరగనున్న దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్, జనవరి 11న ప్రారంభమయ్యే న్యూజిలాండ్ సిరీస్ మధ్య దేశీయ క్యాలెండర్‌లో ఈ మ్యాచ్ ఏకైక వన్డే. రోహిత్ శర్మ విజరు హజారే ట్రోఫీకి అందుబాటులో ఉంటానని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కి తెలియజేసినట్లు సమా చారం. ఇక విరాట్ కోహ్లి కూడా దేశవాళీ లీగ్‌లలో ఆడాల్సి ఉంది. ప్రసుతం కోహ్లి లండన్‌లో ఉన్నాడు. అతడు కూడా దేశీయ సర్క్యూట్‌లో ఆడాలని బోర్డు ఆదేశించింది. ఇద్దరు గత సీజన్‌లో ఇద్దరూ ఒక్కో రంజీ మ్యాచ్‌లో ఆడారు. జనవరిలో కోహ్లి 12ఏళ్ల తర్వాత ఢిల్లీ తరఫున, రోహిత్ 10ఏళ్ల తర్వాత ముంబయి తరఫున ఆడారు. అలాగే ఈ నెల 26న ప్రారంభం కానున్న ముష్తాక్ అలీ టి20 టోర్నీలో రోహిత్ పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

ఫిట్‌గా ఉంటేనే.. : అజిత్ అగార్కర్

ట్రయిల్స్‌లో కోహ్లి, రోహిత్ పేర్లు పరిశీలనలో లేవని సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ స్పష్టం చేశారు. ఇద్దరు ఆటగాళ్లు ట్రోఫీల్లోనే కాదని.. పరుగులలో కూడా భారత క్రికెట్ కోసం చాలా చేశారన్నారు. రాబోయే ప్రపంచకప్ (2027) వరకు ఇంకా చాలా దూరం ఉందని.. వారు ఓ ఫార్మాట్‌లో ఆడుతూ సుదీర్ఘ విరామం తర్వాత దేశీయ మ్యాచ్‌లు ఆడుతూ ఉంటే వారి ప్రదర్శనను అంచనా వేస్తూనే ఉంటామన్నారు. 2027 నాటికి అనేక మార్పులు సాధ్యమేనని, అది కోహ్లి, రోహిత్‌పై మాత్రమే ఆధారపడి ఉండదని, అప్పటికి చాలా మంది యువ ఆటగాళ్ల పరిస్థితి కూడా మారవచ్చని అగార్కర్ స్పష్టం చేశాడు. దేశీయ క్రికెట్‌లో పాల్గొనడం వల్ల ఆటగాళ్ల ఫిట్‌నెస్, టెక్నిక్‌ను పరీక్షిస్తుందని.. కోహ్లి, రోహిత్‌కు, దేశీయ క్రికెట్‌కు తిరిగి కేవలం లాంఛనప్రాయం కాకుండా.. ఇది వారి ఫామ్, భవిష్యత్తుకు కీలకంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నాడు.

# లక్ష్యసేన్, ప్రణయ్ శుభారంభం

## - జపాన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ



**టోక్యో:** జపాన్ మాస్టర్స్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్ శుభారంభం చేశారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో 7వ సీడ్ లక్ష్యసేన్ 21-12, 21-16తో 26వ ర్యాంకర్ కోకి వాటనాబే(జపాన్)ను చిత్తుచేశాడు. ఈ మ్యాచ్‌ను లక్ష్యసేన్ కేవలం 39నిమిషాల్లోనే ముగించాడు. ఇక ప్రణయ్ 16-21, 21-13, 23-21తో గంటా ఎనిమిది నిమిషాల్లో మలేషియాకు చెందిన హెూ-లియోంగ్‌ను ఓడించాడు. ఇక తరుణ్ మన్నేపల్లి 9-21, 19-21తో కేవలం 44 నిమిసాల్లోనే ప్రపంచ 36వ ర్యాంకర్, కొరియాకు చెందిన హెయాక్ జిన్ జోన్ చేతిలో వరుససెట్లలో ఓడాడు. మరో పోటీలో కిరణ్ జార్స్, ఆయుష్ శెట్టి తొలిరౌండ్‌లోనే ఇంటిదారు పట్టారు. కిరణ్ జార్జి 20-22, 10-21తో 4వ సీడ్ మలేషియాకు చెందిన కోక్ జింగ్ చేతిలో, ఆయుష్ శెట్టి 16-21, 11-21తో జపాన్‌కు చెందిన నరోకా చేతిలో పరాజయాన్ని చవిచూశారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-రుత్విక గద్దె జంట 12-21, 21-19, 20-22తో అమెరికా జంట చేతిలో పోరాడి ఓటమిపాలయ్యారు.

# మదనపల్లె కేంద్రంగా కిడ్నీలు దొంగలించే ముఠా

## రాకెట్ సూత్రధారి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు..

## ఏడుగురిపై మానవ అవయవాల అక్రమ రవాణా, చీటింగ్, హత్య పలు సెక్షన్లపై కేసు నమోదు

**మదనపల్లె, సూర్య వాస్తవం, నవంబర్ 12:** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లిలో కిడ్నీల రాకెట్ ముఠా దందా విశాఖ యమునా మృతితో బట్టబయలైంది. అసలు సిసలు సూత్రధారి అన్నమయ్య జిల్లా వైద్యశాలల సమన్వయకర్త (డీసిహెచ్ఎస్) డాక్టర్ ఆంజినేయులు అని ప్రాథమిక విచారణలో తేట తెల్లమైంది. మత్తు మందు డాక్టర్‌గా సుధీర్ఘ అనుభవం గడించిన డాక్టర్ ఆంజినేయులుకు మదనపల్లెతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా, అనంతపురం, కడప జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులతో పరిచయాలు ఉన్నాయి. అదే ఆయుధంగా మార్చుకున్న ఆంజనేయులు తన కొడుకు, కోడలు డాక్టర్లు కావడంతో యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ ఆక్రమ మానవ అవయవాల రవాణా చేస్తూ ఇతరుల్ని చంపి హత్యలకు పాల్పడుతున్నాడు. జిల్లా స్థాయి అధికారిగా ఉండడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మదనపల్లె ఎస్బీఐ కాలనీలో నివాసాల మధ్య అనుమతి లేని ప్రదేశంలో గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సొంతంగా నిర్మించి ఏడాదిగా నిర్వహిస్తున్నాడు. ఇందులో తన కుమారుడు అవినాష్ ఆర్థో సర్జన్ గా, కోడలు శాశ్వతి ఆప్తాలమిక్ సర్జన్ గా ఉండగా, డాక్టర్ ఆంజినేయులు థైరాయిడ్, చక్కెర వ్యాధి తదితర వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారు. ఇదిలా ఉండగా మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పిపిపి విధానం ద్వారా అపోలో వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న దయాలసిస్ సెంటర్ లో డాక్టర్ ఆంజినేయులు తన పలుకుబడి ని ఉపయోగించి కోడలు డాక్టర్ శాశ్వతికి మెడికల్ ఆఫీసర్ గా పోస్టు తెప్పించుకున్నాడు. అటు ప్రభుత్వం నుంచి లక్షలకు లక్షలు జీతాలు కొట్టేస్తూ, దయాలసిస్ సెంటర్ నుంచే కిడ్నీ ల వ్యాపారం మొదలు పెట్టాడు. మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న అపోలో దయాలసిస్ సెంటర్ నుంచే కడ్నీల వ్యాపారానికి బీజం పడింది. మదనపల్లె దయాలసిస్ సెంటర్ లో టెక్నీషియన్ గా ఉన్న బాలరంగడు అలియాస్ బాలు, కదిరి దయాలసిస్ టెక్నీషియన్ గా ఉన్న మెహరాజ్ లను డాక్టర్ ఆంజినేయులు, అతని కోడలు శాశ్వతి లు ప్రభావితం చేశారు. అక్కడికి వచ్చే దయాలసిస్ పేషంట్లలో ఆర్థికంగా బలంగా ఉన్న రెండు కిడ్నీలు పాడైన వారిని ఎంపిక చేసి, వారికి కిడ్నీలను ఏర్పాటు చేసే బాధ్యత బాలరంగడు, మెహరాజ్ లు



తీసుకున్నారు. అక్కడి నుంచి వైజాగ్ జిల్లా గాజువాక కు చెందిన బ్రోకర్లు పెల్లి పద్మ, కాకర్ల సత్య, సూరిబాబు తో సంప్రదింపులు జరిపి వీరికి సన్నిహితురాలు, ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఒంటరి మహిళ అయిన యమున(29) ను ఎంపిక చేసుకున్నారు. సూరిబాబు లోబరుచుకుని లైంగికంగా పలుమార్లు దాడులు చేసి, కామ కోరికలు తీర్చుకుంటూ వచ్చాడు. అంతటితో ఆమెను వదిలేయ కుండా ఏమార్చి తెలివిగా పిక్నిక్ పేరుతో మదనపల్లికి తీసుకొచ్చి లాడ్జిలో బస చేశారు. తన స్నేహితులతో కలిసి పిక్నిక్ కు వెళుతున్నా నంటూ తల్లి సూరమ్మ, తమ్ముడు నాగేంద్రకు చెప్పిన యమున ఇంట్లోనుంచి ఈ నెల 6 వ తేదీ గురువారం వచ్చేసింది. సోమవారం యమున సెల్ నుంచే తల్లి సూరమ్మ కు పద్మ ఫోన్ చేసి యమున చనిపోయినట్లు చెప్పడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ఈ విషయమై రెండో పట్టణ సిఐ రాజారెడ్డి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ వైజాగ్ జిల్లా, ఆనందపురం మండలం, బొడ్డపాలెం గ్రామానికి చెందిన యమున కు భర్త కృష్ణ ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందా డన్నారు. గాజువాక మండలానికి చెందిన పద్మ, సత్య, సూరి బాబులకు మదనపల్లె దయాలసిస్ కేంద్రంలొ పని చేసే బాలరంగడు, కదిరి దయాలసిస్ కేంద్రంలో పనిచేసే మెహరాజ్ లతో పరిచయం ఉంది. వీరు యమున ను నమ్మించి మదనపల్లి తీసుకువచ్చి గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ ఆపరేషన్ ఆదివారం చేయించారన్నారు. ఆపరేషన్ సమయంలో యమున చనిపోవడంతో మృతదేహాన్ని రెండు రోజుల తర్వాత మంగళవారం తిరుపతికి తరలించి, మృతురాలి తల్లి కి సమాచారం ఇచ్చారన్నారు. ఈ వ్యవహారం చేయిదాటి మెడకు చుట్టుకునే పరిస్థితి ఏర్పడడంతో సూరిబాబు112 పోన్ చేయగా



తిరుపతి ఈస్ట్ పోలీసులు దర్యప్తు చేపట్టి, తిరుపతిలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మదనపల్లి టూ టౌన్ కు సమాచారం అందించారు. మృతు రాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం చిత్తూరు జిల్లా డిసిహెచ్ఎస్ ఆంజనేయులు, కిడ్నీ ఆపరేషన్ చేసిన బయటి డాక్టర్ ఒకరు, పద్మ, సత్య, సూరిబాబు, బాలరంగడు, మెహరాజ్ లను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై చీటింగ్, మానవ అవయవాల అక్రమ రవాణా, హత్య తదితర సెక్షన్లపై కేసు నమోదు చేసి పై అధికారుల ఆదేశాలతో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామన్నారు. కేసులో లేని డాక్టర్ అవినాష్, డాక్టర్ శాశ్వతి కలకలం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసు గ్లోబల్ ఆస్పత్రి చుట్టూనే నడిచింది. ఆస్పత్రి నిర్వహణ ను డాక్టర్ ఆంజినేయులు కుమారుడు డాక్టర్ అవినాష్, కోడలు శాశ్వతి లు పర్యవేక్షిస్తారు. పైగా డాక్టర్ శాశ్వతి మదనపల్లె దయాలసిస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ గా కొనసాగుతున్నారు. కిడ్నీ రాకెట్ వ్యవహారంలో వీరు కీలకంగా వ్యవహరించినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. అయితే పోలీసులు నమోదు చేసిన కేసులో వీరిద్దరూ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఎంతమంది ప్రమేయం ఉన్నా అందరిపైనా కేసులు నమోదు చేస్తామని పోలీసులు చెబుతున్నారు.

**విచారణ చేపట్టిన జిల్లా అధికారిణి దేవశిరోమణి**

మదనపల్లె కిడ్నీ రాకెట్ ఉదంతం తో జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషన్ మీడీయా ఆఫీసర్ (డెమో) దేవశిరోమణి, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్ బాబు, 104 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజ్ గోపాల్ బృందం బుధవారం




మదనపల్లె దయాలసిస్ సెంటర్ లో విచారణ చేపట్టారు. అపోలో మేనేజర్ ముఖేష్ విచారించారు. అనంతరం గ్లోబల్ ఆస్పత్రిలో విచారణ చేపట్టారు. నివేదిక ను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామన్నారు.

**అపోలో దయాలసిస్ మెడికల్ ఆఫీసర్ శాశ్వత సస్పెండ్**

మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆభరణలో ఉన్న అపోలో దయాలసిస్ మెడికల్ ఆఫీసర్ శాశ్వత, మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు అపోలో రీజనల్ మేనేజర్ అవినాష్ మీడియాకు బుధవారం సాయంత్రం తెలిపారు..

**మా బిడ్డను పొట్టున పెట్టుకున్నారు.**

నా కుమార్తె యమున భర్త చనిపోయిన షాపులో పని చేసుకుంటూ తన పదేళ్ల కుమారుడిని పోషించుకుంటీందని తల్లి సూరమ్మ కన్నీటి పర్యంతమైంది. పిక్నిక్ వెళ్తున్నానని చెప్పి మాయలోల్ల బారిన పడి ప్రాణాలు కోల్పోయిందన్నారు. యమున కు సన్నిహితంగా ఉన్న సూరిబాబు, అతనికి తెలిసిన పద్మ, సత్య లు మా అక్కను నమ్మించి కిడ్నీ తీసేసి చంపేశారని తమ్ముడు నాగేంద్ర ఆరోపించారు. దెయ్యాలుగా మారి మానవ అవయవాలను దోచుకుంటున్న డాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకిఒవాలని మృతురాలి బాబాయ్ అప్పారావురెడ్డి, మామయ్య నూకరెడ్డి లు కోరుతున్నారు.

# ప్రచారంపై ఉన్న యావ ఆరోగ్యంపై పెట్టండి

**గుత్తి, పామిడి, గుంతకల్లు వైసీపీ కార్యకర్తలతో దద్దరిల్లిన గుంతకల్లు - ముఖ్య అతిథులుగా పాల్గొన్న తిప్పే స్వామి, నైరుతి రెడ్డి**







**పామిడి, సూర్య వాస్తవం,నవంబర్ 12:** గుంతకల్లు నియోజక వర్గం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వై వెంకట్రాంరెడ్డి క్యాంప్ ఆఫీస్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. వైఎస్ఆర్సిపి క్యాంప్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఆర్డీవో ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకి మెమరాండం సమర్పించారు. గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయవద్దని, పీపీపీ విధానంతో ప్రభుత్వం తన అధికారాలను కోల్పోయి పూర్తిగా ప్రయివేటు యాజమాన్యాలకు దాసోహం కావడం ఎంత మాత్రం భావ్యంగా లేదని, ఈ విధానంలో ఫ్రీ సీట్లు (కన్వీనర్ కోటా) పెరుగుతాయని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. వైద్య విద్యనూ, వైద్యాన్నీ ప్రజలందరికీ అందించాలని 17 మెడికల్ కాలేజీలను వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో ఏడు కాలేజీల నిర్మాణం పూర్తి చేసిందని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళినా ఉచితంగా వైద్యం అందేదని, ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వం వీటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం మెడికల్ కాలేజీలను వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో ఏడు కాలేజీల నిర్మాణం పూర్తి చేసిందని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళినా ఉచితంగా వైద్యం అందేదని, ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వం వీటిని పూర్తిగానిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం బాధాకరమన్నారు. వైద్యం ప్రభుత్వ పరంగా ఉండాలి ప్రజలకు అందుబాటులో ఉండాలని 17 మెడికల్ కాలేజీలను నిర్మాణం చేయాలని ఏర్పాట్లు చేస్తే, టీడీపీ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ వ్యక్తులు కట్టబెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాలు సేకరించాలని, రాష్ట్ర గవర్నర్ కి అందించాలని సంబంధిత కార్యాచరణ చేపట్టిందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిప్పే స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి, గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ భవాని, చిన్న బాబు, మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 30 వరకు హౌసింగ్ దరఖాస్తుల స్వీకరణ: హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 12:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) పథకం కింద కొత్త ఇళ్ళ కోసం దరఖాస్తులు నవంబర్ 30వ తేదీ వరకు స్వీకరించబడతాయని తెలియజేయడమైనది. హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా లబ్ధిదారులకు రూ. 1,20,000 మంజూరు చేయబడుతుంది. అదనంగా ఉపాధి హామీ పథకం ద్వారా 90 పని దినాల కింద రూ. 27,000, టాయిలెట్ నిర్మాణానికి రూ. 12,000 అదనంగా అందజేయబడుతుంది. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు తమ గ్రామ సచివాలయానికి వెళ్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సహాయంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు కోసం కావలసిన పత్రాలు: భర్త, భార్య ఆధార్ కార్డులు,రేషన్ కార్డు,డీ ఫార్మ్ /పొజిషన్ సర్టిఫికెట్,కుల మరియు ఆదాయ సర్టిఫికేట్‌లు,రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జాబ్ కార్డు,బ్యాంక్ పాస్‌బుక్ ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో ఆధార్–బ్యాంక్ సీడింగ్ మరియు ఆధార్–మొబైల్ నంబర్ సీడింగ్ తప్పనిసరిగా పూర్తిచేసుకుని రావాలి.



## నారా భువనేశ్వరి కుప్పం పర్యటన

# ఏర్పాట్లను పరిశీలించిన కంచర్ల



**కుప్పం, సూర్య వాస్తవం, నవంబర్ 12:** కుప్పం నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ అధినేత నారా భువనేశ్వరి కుప్పం పర్యటనకు రానున్న సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆమె పర్యటన ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించారు. మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజ్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తో కలిసి భువనేశ్వరి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు.ఇందులో భాగంగా దలవాయి కొత్తపల్లి చెరువు కట్ట ప్రాంతాన్ని పరిశీలించి, హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని వదిలి దళవాయి కొత్తపల్లి చెరువును నీటితో నింపడానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తపేట వినాయక వీధిలో సచివాలయ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్వహిస్తున్న సంజీవని పథకాన్ని పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవ్య స్వచ్ఛంద ఆరోగ్య సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న రక్త పరీక్షల కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య సిబ్బంది పనితీరును అభినందించారు.ఈ కార్యక్రమం పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. భాగంగా రక్త సేకరణ సిబ్బందికి, ప్రజలకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కిరణ్ కుమార్ ఇంటికి వెళ్లి ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, బెస్త కుల కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, రెస్కో డైరెక్టర్ శివ దేవర్, డీకే పల్లి మాజీ ఉపసర్పంచ్ సోమశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, యూనిట్ ఇంచార్జీలు డీకే పల్లి మణి, నబీ, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు వేలు, జిమ్ దాము, సోమశేఖర్ , బూత్ ఇన్చార్జీలు మోహన్, సుభాన్ బాబు, ప్రకాష్, నాయకులు ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854